






### అమ్మవారి కృపతో ప్రజలందరూ

## సుఖసంతోషాలతో ఉండాలి

**-కొర్లకుంట చిత్తారమ్మ విగ్రహ ప్రతిష్టాపనలో పాల్గొన్న ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి**

జిన్నారం/ప్రజాజ్యోతి :

అమ్మవారి కృపతో ప్రజలందరూ సుఖసంతోషాలతో ఆయురారోగ్యాలతో ఉండాలని కోరుకున్నట్లు పటాన్ చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు. జిన్నారం మున్సిపల్ పరిధిలోని కొర్లకుంట గ్రామంలో నూతనంగా నిర్మించిన చిత్తారమ్మ దేవాలయంలో శుక్రవారం నిర్వహించిన అమ్మవారి విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమంలో ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. గ్రామీణ ప్రాంతాల్లో నిర్మించి నూతన దేవాలయాలకు సంపూర్ణ సహకారం అందిస్తున్నట్లు తెలిపారు. ప్రతి ఒక్కరూ దైవభక్తిని పెంపొందించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ మాజీ వైస్ చైర్మన్ ప్రభాకర్, జిన్నారం మున్సిపల్ చైర్మన్ జనార్ధన్, మాజీ జెడ్పిటిసి బాల్ రెడ్డి, మాజీ ఎంపీపీ దేవానందం, కౌన్సిలర్ లు కోఆప్షన్ సభ్యులు , సీనియర్ నాయకులు వెంకటేష్ గౌడ్, ప్రకాశ్ చారి, నరసింహ, బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు, గ్రామస్తులు, ఆలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

### గంగకత్వ కాలువ ఆధునీకరణకు

# ప్రభుత్వం సమ్మతి

- జగ్గారెడ్డి కోరిక మేరకు రూ.42 కోట్ల విడుదలకు ప్రభుత్వం అంగీకారం ౼ 3000 ఎకరాలకు గంగ కత్వ ద్వారా సాగునీరు
- దశాబ్దాలుగా ఆధునీకరణ కు నోచుకోని నిజాం కాలం నాటి గంగ కత్వ కాలువ
- నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, ఆ శాఖ ఉన్నతాధికారుల తో సెక్రటేరియట్ లో సమావేశమైన జగ్గారెడ్డి
- గంగ కత్వ ఆధునీకరణ పనులకు త్వరలో సీఎం రేవంత్ రెడ్డి తో శంఖుస్థాపన

ప్రజా జ్యోతి సంగారెడ్డి స్టాఫ్ రిపోర్టర్: సదాశివపేట మండలం సూరారం గ్రామం నుండి మొదలయ్యే నిజాం కాలం నాటి గంగ కత్వ కాలువ ఆధునీకరణ కు జగ్గారెడ్డి చొరవతో ఎట్టకేలకు మోక్షం లభించింది. నిజాం కాలం లో నిర్మించిన ఈ కాలువ ఇప్పటివరకు మరమ్మత్తు కు నోచుకోలేదు. దశాబ్దాల పాటు మరమ్మత్తుల కోసం అధికారులు ప్రతిపాదనలు పంపుతున్న పనులకు మోక్షం కలుగలేదు. గంగ కత్వ ఆయకట్టు రైతులు , స్థానిక నేతల కోరిక మేరకు జగ్గారెడ్డి రెండు నెలల క్రితం నీటి పారుదల శాఖ అధికారుల తో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఆధునీకరణ పనుల కోసం వెంటనే కొత్త ప్రతిపాదనలు రూపొందించాలని అధికారులకు సూచించారు. కాలువ ఆధునీకరణ పనులకోసం నీటి పారుదల శాఖ అధికారులు రూ.42 కోట్లతో ప్రతిపాదనలు తయారు చేసి ప్రభుత్వానికి పంపారు. ఆ ప్రతిపాదనలకు ప్రభుత్వం తాజాగా ఆమోదం తెలిపింది. నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, ఉన్నతాధికారులతో సెక్రటేరియట్ లో జగ్గారెడ్డి సమావేశం అయ్యారు. గంగకత్వ కాలువకు చేపట్టబోయే ఆధునీకరణ




పనులపై ఈ సమావేశం లో చర్చించారు. ఆధునీకరణ పనులు ఇలా...గంగ కత్వ కాలువ సదాశివపేట మండలం సూరారం గ్రామం లో ప్రారంభం అయ్యి 11 గ్రామాలను కలుపుతూ సదాశివపేట మండలం లోని మాచిరెడ్డి పల్లి గ్రామం వరకు సుమారు 15 కిలో మీటర్ల పొడవునా విస్తరించి ఉంది.

మిగతా 6లో...



## పాడి పరిశ్రమ అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత

- పశుసంరక్షణతో రైతులకు అదనపు ఆదాయం
- సమగ్ర పశు సేవలు - పశు చికిత్స మరియు అవగాహన శిబిరంలో జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్

ప్రజా జ్యోతి సంగారెడ్డి స్టాఫ్ రిపోర్టర్ :సంగారెడ్డి, మే 08:- పాడి పరిశ్రమ రైతులకు స్థిరమైన అదనపు ఆదాయ వనరుగా మారాలని ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటోందని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్

మిగతా 4లో...

# ఆరోగ్యం బాగాలేక మంచానికే పరిమితమైన పేద వృద్ధ మహిళకు ఆర్థిక సహాయం

**- అందజేసిన భీమ్ ఆర్మీ చీఫ్ సీద్ధూ రావణ్**



**జహీరాబాద్, ఏప్రిల్ 08( ప్రజా జ్యోతి న్యూస్):** పట్టణ రాంనగర్ లో అనారోగ్యంతో కొట్టు మిట్టాడుతున్న పేద వృద్ధురాలు అందరూ ఉన్న ఆ వృద్ధ మహిళకు ఎవరు కూడా పట్టించుకోవడం లేదు. మెడిసిన్ కు డబ్బులు లేక అర్థనాదాలు కోరుతుండగా ఒక మిత్రుని ద్వారా భీమ్ ఆర్మీ చీఫ్ సిద్ధూ రావణ్ గారిని సంప్రదించగా వెంటనే సిద్ధూ రావణ్ స్పందించి ఆ వృద్ధ తల్లికి ఆమె ఇంటికి తన టీంతో వెళ్లి మెడిసిన్ కొరకు అలాగే ఆర్థిక సాయం చేశారు. గొప్ప మనసును చాటుకున్న సిద్దు రావణ్ జహీరాబాద్ ప్రాంతంలో ఎక్కడైనా ఎవరైనా కడు పేదరికంలో ఉన్న ఎవరైనా కావచ్చు నేను ఉన్న అంటూ భరోసా ఇచ్చే పెద్ద మనసున్న నాయకుడే సిద్ధూ రావణ్ మరోసారి నేనున్నానంటూ గొప్ప మనిషిని చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో నరసింహ, బాల్రాజ్, బలరాం కామ్లే, సందీప్, నాని, నర్సింలు బాగిరెడ్డిపల్లి, నాగరాజ్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ యూత్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ నూతన రాష్ట్ర కమిటీ ఎన్నిక

**- JF రాష్ట్ర అధ్యక్షుడు డా. జితేందర్ రావు తనుగుల ఆధ్వర్యంలో ఘన సమావేశం**

**-జర్నలిస్టుల ఐక్యతే లక్ష్యంగా ముందుకు్జీఖీ**

**-రాష్ట్ర వ్యాప్తంగా పెద్ద సంఖ్యలో జర్నలిస్టులు ఫెడరేషన్‌లో చేరేందుకు ఆసక్తి**

**హైదరాబాద్, మే 8:** తెలంగాణ యూత్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ (్జీఖీ) రాష్ట్ర అధ్యక్షుడు డా. జితేందర్ రావు తనుగుల ఆధ్వర్యంలో నిర్వహించిన విస్తృత స్థాయి సమావేశంలో నూతన రాష్ట్ర కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మే 5, 2026న జరిగిన ఈ సమావేశం రాష్ట్ర వ్యాప్తంగా జర్నలిస్టుల్లో కొత్త ఉత్సాహాన్ని నింపింది. మీడియా రంగంలో పనిచేస్తున్న యువ జర్నలిస్టులు, వీడియో జర్నలిస్టులు, డిజిటల్ మీడియా ప్రతినిధులు, ఫ్రీలాన్స్ రిపోర్టర్లు పెద్ద సంఖ్యలో పాల్గొని ఫెడరేషన్ కార్యకలాపాలపై తమ మద్దతు ప్రకటించారు. ఈ సమావేశంలో రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్‌గా షేక్ మహబూబ్ ఎన్నిక కాగా, రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా తాటికొండ వెంకటేశం, రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీగా జగత్ కృష్ణ లడ్డు, రాష్ట్ర ట్రెజరర్‌గా ఎల్. మమత బాధ్యతలు స్వీకరించారు. రాష్ట్ర కార్యవర్గ సభ్యులుగా ఉమ, ఎం.డి. నయమత్ ఉల్లా మరియు పీవీ శర్మలను నియమించారు. ఈ సందర్భంగా ్జీఖీ రాష్ట్ర అధ్యక్షుడు డా. జితేందర్ రావు తనుగుల మాట్లాడుతూ, జర్నలిస్టుల సమస్యల పరిష్కారమే ఫెడరేషన్ ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. రాష్ట్రంలో జర్నలిస్టులు ఎదుర్కొంటున్న అక్రిడిటేషన్ సమస్యలు, ఉద్యోగ భద్రత, సంక్షేమ పథకాలు, ఆరోగ్య భద్రత, మీడియా స్వేచ్ఛ వంటి అంశాలపై ్జీఖీ నిరంతరం పోరాటం చేస్తోందని తెలిపారు. అలాగే ప్రస్తుతం తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా అనేక మంది జర్నలిస్టులు ్జీఖీలో చేరేందుకు ఆసక్తి చూపుతున్నారని, త్వరలో మరిన్ని జిల్లాల్లో భారీ స్థాయిలో సభ్యత్వ నమోదు కార్యక్రమాలు చేపట్టనున్నట్లు వెల్లడించారు. జర్నలిస్టుల ఐక్యతతోనే మీడియా రంగానికి గౌరవం, భద్రత సాధ్యమవుతుందని ఆయన పేర్కొన్నారు. జిల్లా కమిటీల ప్రకటనసంగారెడ్డి జిల్లా కమిటీసంగారెడ్డి జిల్లా అధ్యక్షుడిగా ఆకాష్, ఉపాధ్యక్షుడిగా బోయిని శేఖర్, జిల్లా ప్రధాన కార్యదర్శిగా ఎం. రాజశేఖర్, జిల్లా ట్రెజరర్‌గా టి. సంగమేశ్వర్,



ఆర్గనైజింగ్ సెక్రటరీగా నాగరాజు ఎన్నికయ్యారు. వికారాబాద్ జిల్లావికారాబాద్ జిల్లా అధ్యక్షుడిగా మహమ్మద్ ముక్తార్ బాధ్యతలు స్వీకరించారు. మేడ్చల్ జిల్లా ప్రెసిడెంట్ ఎం మల్లేశంమేడ్చల్ జిల్లా వైస్ ప్రెసిడెంట్‌గా నూతన సభ్యులను నియమించారు. రంగారెడ్డి జిల్లారంగారెడ్డి జిల్లా వైస్ ప్రెసిడెంట్‌గా సంధ్య ఎన్నికయ్యారు. మెదక్ జిల్లా కమిటీమెదక్ జిల్లా అధ్యక్షుడిగా మధుసూదనాచారి, ఉపాధ్యక్షుడిగా అంకం సురేష్ ఎన్నిక కాగా, పటాన్చెరు నియోజకవర్గ అధ్యక్షుడిగా హరీష్ రెడ్డి బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన నాయకులు మాట్లాడుతూ, జర్నలిస్టుల హక్కుల పరిరక్షణ, సంక్షేమ కార్యక్రమాల అమలు, మీడియా రంగంలో యువతకు అవకాశాలు కల్పించడం, జిల్లా స్థాయిలో జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని తెలిపారు. కార్యక్రమంలో పలువురు సీనియర్ జర్నలిస్టులు, మీడియా ప్రతినిధులు, యువ జర్నలిస్టులు మరియు ్జీఖీ సభ్యులు పాల్గొని నూతన కమిటీకి శుభాకాంక్షలు తెలిపారు. సమావేశం అనంతరం సభ్యులంతా ఐక్యంగా పనిచేసి ్జీఖీను రాష్ట్రంలో బలమైన జర్నలిస్టుల వేదికగా తీర్చిదిద్దాలని సంకల్పం వ్యక్తం చేశారు.

# మిర్జంపల్లి తాండలో పశువైద్య శిబిరం రైతులకు అవగాహన



**జహీరాబాద్, మే 08(ప్రజా జ్యోతి న్యూస్):** రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా మొగుడంపల్లి మండలం మిర్జంపల్లి తాండలో సమగ్ర పశు సంవర్ధక చికిత్స, అవగాహన శిబిరం నిర్వహించారు. గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద జరిగిన ఈ శిబిరానికి సర్పంచ్ సుభాష్ జాదవ్, ఉపసర్పంచ్ రమేష్ రాథోడ్, పశు వైద్యాధికారి డా. సునీల్ దత్, మండల వ్యవసాయ అధికారి నవీన్ కుమార్ హాజరయ్యారు. శిబిరంలో పశువులకు ఉచిత వైద్య సేవలు అందించడంతో పాటు పశుసంవర్ధకంపై రైతులకు అవగాహన కల్పించారు. ప్రభుత్వం చేపట్టిన కార్యక్రమా లను రైతులు సద్వినియోగం చేసుకోవాలని అధికారులు సూచించారు.( ఏఈఓ), భూమయ్య ( ఏఈఓ), ఎన్. కిషన్ రావు (వీఎల్ఓ), ధనశ్రీ, నరేష్ ఎల్ఎస్ఏ,శంకర్ ఓఎస్, కుమార్ రాథోడ్ (విజయ డైరీ జహీరాబాద్), కృష్ణ ప్రసాద్ ఓఎస్ రాణమ్మ ఓఎస్, శ్రీను గోపాలమిత్రతో పాటు స్థానిక పశుకాపర్లు, రైతులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇళ్ల భూమి పూజ కార్యక్రమం



**మునిపల్లి మే 8 (ప్రజా జ్యోతి):** మండల పరిధిలోని ఇబ్రహీంపూర్ గ్రామంలో నాలుగు ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి భూమి పూజ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ గారి ఆదేశానుసారం జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఏఎంసీ చైర్మన్ సుధాకర్ రెడ్డి హాజరై పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పేద ప్రజలకు సొంత ఇంటి కలను సాకారం చేయాలనే లక్ష్యంతో ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని అమలు చేస్తోందని తెలిపారు. అర్హులైన ప్రతి పేద కుటుంబానికి ప్రభుత్వం అండగా నిలుస్తుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ రాంరెడ్డి, ఎంపీడీఓ చంద్రయ్య, ఎంపీడీఓ కార్యాలయ సిబ్బంది శ్రీనివాస్, కరీం, ఇబ్రహీంపూర్ సర్పంచ్ ల్యాగాల అశోక్, ఉపసర్పంచ్ మొహియుద్దీన్, గ్రామ శాఖ అధ్యక్షుడు షేక్ అలీ, యూత్ అధ్యక్షుడు ప్రేమ్, వార్డు సభ్యులు, గ్రామ ప్రజలు మరియు తదితరులు పాల్గొన్నారు.

# ఆడబిడ్డ పెళ్లి కానుకగా ఆర్థిక సాయం అందజేత

**- హుగ్గేల్లీ గ్రామ సర్పంచ్ పట్లోళ్ళ.విమల శ్రీనివాస్ రెడ్డి**



**జహీరాబాద్ మే 08(ప్రజా జ్యోతి న్యూస్):** మండల పరిధిలోని హుగ్గేల్లీ గ్రామంలో సామాజిక బాధ్యతతో ముందుకు వస్తున్న సర్పంచ్ పట్లోళ్ళ.విమల శ్రీనివాస్ రెడ్డి మరోసారి తన మాట నిలబెట్టుకున్నారు. ఎన్నికల సమయంలో గ్రామంలోని ఆడబిడ్డల పెళ్లిళ్లకు ఆర్థిక సహాయం అందిస్తామని ఇచ్చిన హామీ మేరకు శుక్రవారం( మోముల సంగీత– పాండురంగా రెడ్డి) కుమార్తె శృతి వివాహానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించి పెళ్లికానుకగా ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ పట్లోళ్ళ.విమల శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ గ్రామంలోని ఆడబిడ్డల పెళ్లిళ్లకు తన వంతు సహాయం అందించడం ఆనందంగా ఉందని తెలిపారు. ఈ సందర్భంగా వధువు కుటుంబ సభ్యులు తమ కుమార్తె పెళ్లికి సహాయం అందించిన సర్పంచ్ విమల శ్రీనివాస్ రెడ్డికి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ సంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి జగదీశ్వర్ రెడ్డి, గ్రామ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు రాజు, సీనియర్ నాయకులు మునిందర్ రెడ్డి, రాములు, పాండు ముదిరాజ్, నర్సింహారెడ్డి మరియు తదితరులు పాల్గొన్నారు.

## నిరుపేదలకు ఆపన్నహస్తం

# ముఖ్యమంత్రి సహాయ నిధి

**-పటాన్ చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి**

**-ఒక లక్ష 50 వేల రూపాయల విలువైన ఎల్ఓసి పంపిణీ**




**పటాన్ చెరు/ప్రజాజ్యోతి :** ఆపత్కాల సమయంలో నిరుపేదలకు ఆపన్న హస్తం అందించడంలో ముఖ్యమంత్రి సహాయనిధి అండగా నిలుస్తున్నదని పటాన్ చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. రామచంద్రాపురం ఎస్ ఎన్ కాలనీకి చెందిన మరియమ్మ గత కొంత కాలంగా అనారోగ్యంతో బాధపడుతోంది. ఈ క్రమంలో మెరుగైన చికిత్స కోసం ఎమ్మెల్యే ద్వారా ముఖ్యమంత్రి సహాయనిధి కి దరఖాస్తు చేసుకున్నారు. ఈ నేపథ్యంలో ప్రభుత్వం నుండి మంజూరైన ఒక లక్ష 50 వేల రూపాయల విలువైన ఎల్ఓసి పత్రాలను శుక్రవారం సాయంత్రం క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే జిఎంఆర్ చేతుల మీదుగా అందచేశారు. ఈ కార్యక్రమంలో రామేశ్వరంబండ కౌన్సిలర్ అంతి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# అమ్మ ఆశయాల కోసం పనిచేస్తాం

**- జహీరాబాద్ మాజీ ఎంపీ బీబీ పాటిల్**

**-అనసూయమ్మకు ఘన నివాళులు**



**జహీరాబాద్, ఏప్రిల్ 08(ప్రజా జ్యోతి న్యూస్):** వేదభక్తి, దైవభక్తిని ప్రజల్లో పెంపొందించిన బర్దిపూర్ మాతృమూర్తి మాతృశ్రీ అనసూయ మాత ఆశయాల సాధన కోసం నిరంతరం కృషి చేస్తామని జహీరాబాద్ మాజీ పార్లమెంట్ సభ్యులు బీబీ పాటిల్ అన్నారు. శుక్రవారం జహీరాబాద్ బీజేపీ నాయకులతో కలిసి బర్దిపూర్ శ్రీ దత్తగిరి మహారాజ్ ఆశ్రమాన్ని ఆయన సందర్శించారు. ఇటీవల శివైక్యం చెందిన మాతృమూర్తి అనసూయ మాత సమాధి స్థలమైన ఆనంద మండపాన్ని దర్శించుకుని పుష్పాంజలి ఘటించి ఘన నివాళు లు అర్పించారు. ఆశ్రమ పీఠాధిపతి అవధూత గిరి, సిద్దేశ్వరనంద్ పరామ ర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రజలను ఆధ్యాత్మిక మార్గంలో నడిపించిన అమ్మ మన మధ్య లేకపోవడం ఎంతో బాధాకరమన్నారు. అమ్మ చూపిన మార్గాన్ని కొనసాగిస్తూ, ఆమె ఆశయాలను ముందుకు తీసుకెళ్లేందుకు తాము పూర్తి స్థాయిలో సహకరిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు గొల్ల భాస్కర్, మాజీ జెడ్పీటీసీ సభ్యులు మోహన్ రెడ్డి, పండరినాథ్, ఉత్సవ కమిటీ సభ్యులు రమేష్ పాటిల్, కోట శ్రీనివాస్, బీ. కృష్ణ, వడ్ల సంగమేశ్వర్, బోయి ఎల్లన్న తదితరులు పాల్గొన్నారు. పెద్ద సంఖ్యలో భక్తులు హాజరై అమ్మకు శ్రద్ధాంజలి అర్పించారు.

# మెగా జాబ్ మేళా విజయవంతం





ప్రజా జ్యోతి సంగారెడ్డి స్టాఫ్ రిపోర్టర్ :ప్రజా పాలన -- ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా ఉమ్మడి మెదక్ జిల్లాకు సంబంధించిన మెగా జాబ్ మేళాను శు క్రవారం సంగారెడ్డి జిల్లా తార డిగ్రీ కళాశాలలో విజయవంతంగా నిర్వహించినట్లు జిల్లా యువజన మరియు క్రీడల అధికారి అఖిలేష్ రెడ్డి తెలిపారు. యువతకు ఉపాధి అవకాశాలు కల్పించడం, ప్రైవేట్ రంగ సంస్థలతో అనుసంధానం చేయడం లక్ష్యంగా నిర్వహించిన ఈ జాబ్ మేళాకు ఉమ్మడి మెదక్ జిల్లా పరిధిలోని సంగారెడ్డి, మెదక్, సిద్దిపేట జిల్లాల నుంచి సుమారు 1500 మంది యువతీ యువకులు హాజరయ్యారని తెలిపారు. ఈ జాబ్ మేళాలో ఐటీ, మ్యానుఫ్యాక్చరింగ్, సర్వీస్ సెక్టార్ తదితర రంగాలకు చెందిన సుమారు 60 ప్రముఖ కంపెనీలు పాల్గొని అభ్యర్థులకు ఇంటర్వ్యూలు, స్క్రీనింగ్ పరీక్షలు నిర్వహించినట్లు వెల్లడించారు. అర్హత సాధించిన అభ్యర్థులకు సంబంధిత కంపెనీలు యువజన మరియు క్రీడల వారోత్సవాల ముగింపు కార్యక్రమంలో నియామక ఉత్తర్వులు అందజేయనున్నట్లు తెలిపారు.

# అమ్మవారి కృపతో ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలి

**-కొర్లకుంట చిత్తారమ్మ విగ్రహ ప్రతిష్టాపనలో పాల్గొన్న ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి**

**జిన్నారం/ప్రజాజ్యోతి :** అమ్మవారి కృపతో ప్రజలందరూ సుఖసంతోషాలతో ఆయురారోగ్యాలతో ఉండాలని కోరుకున్నట్లు పటాన్ చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు. జిన్నారం మున్సిపల్ పరిధిలోని కొర్లకుంట గ్రామంలో నూతనంగా నిర్మించిన చిత్తారమ్మ దేవాలయంలో శుక్రవారం నిర్వహించిన అమ్మవారి విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమంలో ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. గ్రామీణ ప్రాంతాల్లో నిర్మించి నూతన దేవాలయాలకు సంపూర్ణ సహకారం అందిస్తున్నట్లు తెలిపారు. ప్రతి ఒక్కరూ దైవభక్తిని పెంపొందించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ మాజీ వైస్ చైర్మన్ ప్రభాకర్, జిన్నారం మున్సిపల్ చైర్మన్ జనార్దన్, మాజీ జెడ్పీటీసి బాల్ రెడ్డి, మాజీ ఎంపీపీ దేవానందం, కౌన్సిలర్ లు కోఆప్షన్ సభ్యులు , సీనియర్ నాయకులు వెంకటేష్ గౌడ్, ప్రకాశ్ చారి, నరసింహ, బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు, గ్రామస్తులు, ఆలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



# చలో పరేడ్ గ్రౌండ్స్- భారీ బహిరంగ సభ



**జహీరాబాద్, మే 08(ప్రజా జ్యోతి న్యూస్):** ఈ నెల 10వ తేదీన నిర్వహించబోయే సభను అత్యంత ప్రతిష్టాత్మకంగా తీసుకున్నట్లు బీజేపీ నేతలు ప్రకటించారు. "చలో పరేడ్ గ్రౌండ్స్" నినాదంతో సుమారు 10 లక్షల మంది ప్రజలను సమీకరించడమే లక్ష్యంగా పెట్టు కున్నట్లు తెలిపారు.ఇది తెలంగాణ రాజకీయా ల్లో ఒక మైలురాయిగా నిలుస్తుందని ధీమా వ్యక్తం చేశారు. నిమ్స్ అభివృద్ధి మరియు వైద్య మౌలిక సదుపాయాలు: ప్రెస్ మీట్‌లో నేతలు ప్రధానంగా కేంద్ర ప్రభుత్వం తెలంగాణ లోని ఆరోగ్య రంగానికి అందిస్తున్న సహకారం గురించి మాట్లాడారు. ముఖ్యంగా నిమ్స్ (టీ×మీ) ఆసుపత్రి అభివృద్ధి కోసం కేంద్రం కేటాయించిన నిధులు, అత్యాధునిక బ్లాక్‌ల నిర్మాణం మరియు సామాన్యులకు అందు తున్న మెరుగైన వైద్య సేవలను ప్రస్తావించారు .పారిశ్రామికాభివృద్ధి మరియు నిధుల మళ్లింపు: తెలంగాణలో పారిశ్రామిక వృద్ధికి కేంద్రం ఇస్తున్న ప్రోత్సాహకాలు, ముఖ్యంగా ఐటి (×ు) మరియు మౌలిక సదుపాయాల ప్రాజెక్టుల గురించి చర్చించారు. కేంద్ర ప్రభుత్వం రాష్ట్రానికి కేటాయించిన సుమారు రూ.10 లక్షల కోట్ల నిధుల వినియోగంపై స్పష్టతనిస్తూ, రాష్ట్ర ప్రభుత్వం ఈ నిధులను ప్రచారం కోసం వాడుకుంటోందని విమర్శించారు. ఈ సమావేశంలో మాజీ పార్లమెంట్ సభ్యులు, బీజేపీ రాష్ట్ర కార్యవర్గ ప్రత్యేక ఆహ్వానితులు బిబి పాటిల్, విజయ మోహన్ రెడ్డి, మాజీ డీసీసీబీ చేర్మెన్ జైపాల్ రెడ్డి మరియు జిల్లా ప్రధాన కార్యదర్శి నౌబాద్ జగన్నాథ్, ఉపా అధ్యక్షులు గొల్ల భాస్కర్, మండల అధ్యక్షులు రమేష్ రెడ్డి, వైద్యనాథ్, విశ్వనాథ్, దుర్గయ్య కౌన్సిలర్ శ్రావణ్, మరియు పాదురంగ రెడ్డి, విజేందర్ రెడ్డి, కృష్ణ రెడ్డి, శంకర్ రెడ్డి, సోమ అనిల్, అరుణ్, జగన్నాథ్ హిందూస్, మారయ్య, సునీల్, సురేష్ పూరి, యశ్వంత్ రావు పాటిల్, రవి, హృషఢ్, రాజ్ కుమార్, కార్తీక్ రెడ్డి, ఆఫ్సర్, విట్టల్ రెడ్డి, మరియు ముఖ్య నాయకులు పాల్గొన్నారు. వీరు సభ విజయవంతం కోసం కార్యకర్తలకు దిశానిర్దేశం చేశారు. నేతల ప్రసంగాల మోదీ విజన్: "వికసిత భారత్" కోసం ప్రధాని మోదీ చేస్తున్న కృషిని వివరించారు. కాజీపేట కోచ్ ఫ్యాక్టరీ: కేంద్రం తెలంగాణకు ఇచ్చిన పెద్ద ప్రాజెక్టులలో ఒకటైన కాజీపేట వ్యాగన్ రిపేర్ వర్క్ షాప్/కోచ్ ఫ్యాక్టరీ గురించి ప్రత్యేకంగా ప్రస్తా వించారు. కార్యకర్తల సన్నద్ధత: బూత్ స్థాయి నుండి ప్రజలను తరలించేందుకు ఇప్పటికే అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయని, మే 10న పరేడ్ గ్రౌండ్స్ కాషాయమయం అవుతుందని పేర్కొన్నారు.

# ప్రజాపాలన - ప్రగతి ప్రణాళికలో భాగంగా మత్స్యకారులకు అవగాహన సదస్సు




**ప్రజా జ్యోతి సంగారెడ్డి స్టాఫ్ రిపోర్టర్ :సంగారెడ్డి, మే 08:** - ప్రజాపాలన -- ప్రగతి ప్రణాళిక" కార్యక్రమంలో రైతు వారోత్సవంలో భాగంగా శుక్రవారం జిల్లా కలెక్టరేట్ ఆడిటోరియంలో మత్స్యకారులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ప్రజాప్రతినిధులు, మత్స్యకార సంఘాలప్రతినిధులు, మత్స్యశాఖ అధికారులు హాజరయ్యారు. ఈ సదస్సు లో చెరువులలో కలుపు మొక్కల నివారణ, చేపలకు వచ్చే వివిధ రకాల వ్యాధుల నియంత్రణ, అధిక మత్స్య ఉత్పత్తి సాధనకు తీసుకోవాల్సిన చర్యలపై మత్స్యకారులకు అవగాహన కల్పించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్సీ అంజిరెడ్డి మాట్లాడుతూ, ప్రధానమంత్రి మత్స్య సంపద యోజన కింద కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల గురించి మత్స్యకారులకు వివరించారు. మత్స్యకారులకు అందిస్తున్న ప్రమాద భీమా పథకాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా అసిస్టెంట్ ప్రొఫెసర్ ముత్తప్ప మాట్లాడుతూ చేపలకు వచ్చే వ్యాధులు, వాటి నివారణ పద్ధతులపై విపులంగా వివరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా మత్స్యశాఖ అధికారి ఎం వెంకయ్య,జిల్లా మత్స్యకారుల సంఘం పర్సన్ ఇన్ చార్జ్ గున్నాల నర్సింగ్ రావు, జిల్లా మత్స్య డైరెక్టర్లు వెంకటేశం (బొంతపల్లి), చాపల హనుమంతు (సదాశివపేట్), బెస్త లాలప్ప (నాగన్‌పల్లి), నాగరాజు (జోగిపేట్), మత్స్యశాఖ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# రోడ్లపై రైతులు ధాన్యాన్ని ఎండబెట్టడం శుభ్రపరచడం (మార్పిడి) చేయడం చట్ట రీత్యా నేరం

**- సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ రవి గౌడ్**




**కల్హే ర్. 8.మే. ప్రజా జ్యోతి :** ఎవరైన ప్రజల రవాణా భద్రతకు ఇది తీవ్రమైన ప్రమాదాన్ని కలిగించే వ్యక్తులపై తగు చర్యలు తీసుకోబడును. రోడ్లపై ధాన్యం మార్పిడి వల్ల కలిగే ప్రమాదాలు: రోడ్డు మీద ధాన్యం పరచడం వల్ల వాహనాలు జారిపోయే ప్రమాదం ఉంది.. పలు ప్రమాదాలకు ముఖ్య కారణం అవుతుంది అట్టి వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకోబడును ఆరబెట్టి న పంటలపై నుంచి జారిపడి మ రణించి వారి సంఖ్య ఎక్కువ ఉంది పంటను ఆరబెట్టిన వారు అవుతారు. ట్రాఫిక్కు ఆటంకం కలిగి ప్రమాదాలు జరిగే అవకాశం ఎక్కువ. అత్యవసర సేవల వాహనాలు వెళ్లడంలో అంతరాయం కలుగుతుంది.. రహదారి వినియోగనిబంధనలుఉల్లంఘించినట్లుగాపరిగణించబడుతుంది.. ధాన్యాన్ని రోడ్డుపై ఆరబెట్టడం వలన, రోడ్డు ప్రమాదాలు జరిగి ప్రాణాపాయం జరిగే అవకాశాలు చాలా ఎక్కువ.రైతులకు తెలియజేయునది ఏమనగా:ప్రజల రవాణా భద్రత దృష్ట్యా ప్రభుత్వం ప్రధాన రహదారులు, గ్రామ రహదారులు, అంతర్గత రహదారులపై ధాన్యాన్ని మార్పిడి చేయరాదు. ధాన్యాన్ని ఎండబెట్టడం, శుభ్రపరచడం వంటి పనులు మీ వ్యవసాయ భూముల్లో లేదా గ్రామ పంచాయతీ నిర్ణయించిన ప్రదేశాల్లో చేయవలసిందిగా కోరడమైనది. నిబంధనలు ఉల్లంఘించిన పక్షంలో సంబంధిత వ్యక్తులపై చట్టపరమైన చర్యలు తీసుకోబడును . ఏ రవి గౌడ్, సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ , కల్హేర్ పోలీస్ స్టేషన్.

# పాడి పరిశ్రమ అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత

**- పశుసంరక్షణతో రైతులకు అదనపు ఆదాయం**

**- సమగ్ర పశు సేవలు - పశు చికిత్స మరియు అవగాహన శిబిరంలో జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్**





**ప్రజా జ్యోతి సంగారెడ్డి స్టాఫ్ రిపోర్టర్ :సంగారెడ్డి, మే 08:-** పాడి పరిశ్రమ రైతులకు స్థిరమైన అదనపు ఆదాయ వనరుగా మారాలని ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటోందని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ తెలిపారు. ప్రజాపాలన -- ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా చౌటుకూరు మండలం సరాఫ్‌పల్లి గ్రామంలో శుక్రవారం పశుసంవర్ధక శాఖ మరియు పాడి పరిశ్రమ అభివృద్ధి సహకార సమాఖ్య లిమిటెడ్ ఆధ్వర్యంలో నిర్వహించిన సమగ్ర పశు సేవలు, పశు చికిత్స మరియు అవగాహన శిబిరంలో జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ గ్రామంలో పశుసంపద అధికంగా ఉండటం ఆనందంగా ఉందని, పాడి పరిశ్రమ అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందని తెలిపారు. రైతుల ఆదాయాన్ని పెంచడంలో పశుసంపద కీలక పాత్ర పోషిస్తోందని పేర్కొన్నారు.పశువుల ఆరోగ్య పరిరక్షణ, డివార్మింగ్, టీకాలు, పశుగ్రాస నిర్వహణ, సంతానోత్పత్తి సేవలు, పాల ఉత్పత్తి పెంపు వంటి అంశాలపై రైతులకు అవగాహన కల్పించేందుకు ఇటువంటి శిబిరాలు ఎంతో ఉపయోగకరమని కలెక్టర్ తెలిపారు. పశుసంవర్ధక శాఖ అధికారులు గ్రామస్థాయిలో రైతులకు మరింత చేరువై సేవలు అందించాలని సూచించారు.పశువుల చికిత్సలు, శస్త్రచికిత్సల కోసం అవసరమైన టేబుళ్లు ఏర్పాటు చేయాలని గ్రామస్థులు కోరగా, సంబంధిత అంశంపై తగిన చర్యలు తీసుకోవాలని పశుసంవర్ధక శాఖ అధికారి వసంత కుమారిని కలెక్టర్ ఆదేశించారు. ప్రతి సోమవారం జిల్లా కలెక్టరేట్‌తో పాటు రెవెన్యూ డివిజన్ స్థాయిలో ప్రజావాణి కార్యక్రమం నిర్వహిస్తున్నామని, ప్రజలు తమ సమస్యలను అక్కడ తెలియజేసి పరిష్కారం పొందవచ్చని కలెక్టర్ తెలిపారు. ఈ సందర్భంగా పలువురు రైతులకు సబ్సిడీపై పశు గ్రాస విత్తనాలను పంపిణీ చేశారు. శిబిరంలో పశువులకు డివార్మింగ్ మందులు వేయడంతో పాటు పశు సంరక్షణలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలపై అధికారులు అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి వసంత కుమారి, జిల్లా వ్యవసాయ అధికారి ప్రసాద్, గ్రామ సర్పంచ్, తహసిల్దార్, రైతులు, పాడి రైతులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# ఎన్.ఆర్.ఎల్.ఎం టీమ్ మహిళ సంఘాలపై పరిశీలన

**కొండాపూర్ ప్రజా జ్యోతిః** మండలంలోని అనంతసాగర్, హరిదాస్ పూర్ గ్రామ సంఘాలను ఎన్ ఆర్ ఎల్ ఎం టీమ్ సందర్శించారు గ్రామ మహిళా సంఘాలు ఆహారం, పోషణ, ఆరోగ్యం అంశాలపై చేపడుతున్న కార్యక్రమాలను పరిశీలించారు.ఈ సందర్భంగా పోషణకురం కిచెన్ గార్డెన్స్, న్యూట్రి గార్డెన్స్, పెరటి కోళ్ల పెంపకం వంటి కార్యక్రమాలను సందర్శించి వివరాలు తెలుసుకున్నారు.అలాగేమాతా--శిశుఆరోగ్యంమెరుగుపడేందుకు తీసుకుంటున్న చర్యలను కూడా పరిశీలించారు.ఈ కార్యక్రమంలో అడిషనల్ ప్రాజెక్ట్ డైరెక్టర్ సూర్యారావు, డీపీఎం



జానకి, డీపీఎం మల్లేశం, ఏపీఎం మాణిక్యం, సీసీలు, వివోఏలు, సంఘ సభ్యులు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోళ్లలో రైస్ మిల్లర్లు పూర్తి సహకారం అందించాలి

**- జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్**






**ప్రజా జ్యోతి సంగారెడ్డి స్టాఫ్ రిపోర్టర్ :సంగారెడ్డి, మే 08:-** జిల్లాలో వరి ధాన్యం కొనుగోలు ప్రక్రియను సాఫీగా, వేగవంతంగా నిర్వహించేందుకు రైస్ మిల్లర్లు పూర్తి సహకారం అందించాలని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ కోరారు.శుక్రవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ధాన్యం కొనుగోళ్లపై రైస్ మిల్లర్లతో సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రస్తుతం జిల్లాలో ధాన్యం కొనుగోళ్లు కొనసాగుతున్న నేపథ్యంలో రైతులు ఎలాంటి ఇబ్బందులు ఎదుర్కోకుండా అధికారులు, మిల్లర్లు సమన్వయంతో పనిచేయాలని కలెక్టర్ ఆదేశించారు. కొనుగోలు కేంద్రాల నుండి మిల్లులకు చేరుతున్న ధాన్యాన్ని వెంటనే అన్‌లోడ్ చేసుకోవాలని, ఆలస్యం జరగకుండా తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు.మిల్లర్లు అవసరానికి అనుగుణంగా ఎక్కువ సంఖ్యలో హమాలీలను ఏర్పాటు చేసుకోవాలని, ధాన్యం నిల్వలు పేరుకుపోకుండా చూడాలని తెలిపారు.రైతులు ధాన్యం విక్రయానికి వచ్చినప్పుడు నిరీక్షణ లేకుండా త్వరితగతిన ప్రక్రియ పూర్తి అయ్యేలా చర్యలు చేపట్టాలని పేర్కొన్నారు.కొనుగోలు ప్రక్రియలో ఎలాంటి అవాంతరాలు తలెత్తకుండా అధికారులు నిరంతరం పర్యవేక్షణ చేపట్టాలని, మిల్లర్లు పూర్తి సహకారం అందించాలని కలెక్టర్ కోరారు.ఈ సందర్భంగా రైస్ మిల్లర్లు తమకు ఎదురవుతున్న పలు సమస్యలను జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్లగా, ఆయా సమస్యలను పరిశీలించి పరిష్కారానికి తగిన చర్యలు తీసుకుంటామని కలెక్టర్ హామీ ఇచ్చారు.ఈ సమావేశంలో అడిషనల్ కలెక్టర్ టి.ఎల్. సంగీత, జిల్లా పౌర సరఫరాల అధికారి, సివిల్ సప్లై డీఎం, డి సి ఓ,రైస్ మిల్లర్లు తదితరులు పాల్గొన్నారు.

# పేదలకు అండగా ముఖ్యమంత్రి సహాయ నిధి

**-మరియమ్మకు రూ. 1.50 లక్షల ఎల్.ఓ.సిఅందజేత**



**రామచంద్రాపురం(మే 8 ప్రజాజ్యోతి):** నిరుపేదలకు ఆపన్నహస్తం అందించడంలో ప్రభుత్వం ఎల్లప్పుడూ ముందుంటుందని ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. రామచంద్రాపురం ఎస్.ఎన్ కాలనీకి చెందిన మరియమ్మ గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్నారు. ఆమె మెరుగైన వైద్య చికిత్స కోసం ప్రభుత్వం రూ. 1.50 లక్షల విలువైన ఎల్.ఓ.సి (ాప్వవతీ శీట జతీవసఱ్) పత్రాన్ని మంజూరు చేసింది.శుక్రవారం జరిగిన ఒక కార్యక్రమంలో ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి స్వయంగా ఈ పత్రాన్ని బాధితురాలి కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఆర్థిక ఇబ్బందుల వల్ల ఏ పేదవాడు వైద్యానికి దూరం కాకూడదన్నదే ప్రభుత్వ సంకల్పమని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి సహాయ నిధి (జవీ=ఖీ) నిరుపేదల ప్రాణాలను కాపాడటంలో కొండంత అండగా నిలుస్తోందని ఆయన కొనియాడారు.ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ అంతిరెడ్డి, స్థానిక నాయకులు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు. ప్రభుత్వ సాయం పట్ల మరియమ్మ కుటుంబ సభ్యులు హర్షం వ్యక్తం చేస్తూ, ఎమ్మెల్యేకు మరియు ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు.

## తూప్రాన్ టోల్ ప్లాజా వద్ద భారీ రేషన్ బియ్యం పట్టివేత

**వాహనాల తనిఖీల్లో 250 క్వింటాళ్ల పీడీఎస్ బియ్యం స్వాధీనం**

**అప్రమత్తంగా వ్యవహరించిన తూప్రాన్ పోలీసులు**



**తూప్రాన్ (ప్రజాజ్యోతి) మే 08:** మెదక్ జిల్లా తూప్రాన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని 44వ జాతీయ రహదారి టోల్ ప్లాజా వద్ద ఎస్ఐ గంగారాజు ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రత్యేక వాహన తనిఖీల్లో భారీగా రేషన్ బియ్యం పట్టుబడింది. హైదరాబాద్ నుంచి నిజామాబాద్ వైపు అనుమానాస్పదంగా వెళ్తున్న లారీని పోలీసులు ఆపి తనిఖీ చేయగా, అందులో సుమారు 250 క్వింటాళ్ల పీడీఎస్ బియ్యం ఉన్నట్లు గుర్తించారు. వెంటనే అప్రమత్తమైన పోలీసులు బియ్యాన్ని పరిశీలన నిమిత్తం సివిల్ సప్లై కార్యాలయానికి తరలించారు. లారీ నంబర్ ఖాూ 53 4130గా గుర్తించగా, డ్రైవర్ తెలిపిన వివరాల ప్రకారం వాహనం కర్ణాటక రాష్ట్రం నుంచి ఛత్తీస్‌గఢ్ వైపు వెళ్తున్నట్లు సమాచారం. ఘటనపై సివిల్ సప్లై అధికారులకు సమాచారం అందించామని, వారి నివేదిక ఆధారంగా తదుపరి చట్టపరమైన చర్యలు తీసుకొని కేసు నమోదు చేస్తున్నట్లు తూప్రాన్ ఎస్ఐ గంగారాజు తెలిపారు.

## మత్స్య కార్మికులకు ప్రభుత్వం పెద్దపీట

**–జిల్లా అదనపు కలెక్టర్ నగేష్**






**మెదక్ (ప్రజాజ్యోతి )మే 08:** మత్స్య కార్మికులకు ప్రభుత్వం పెద్ద పీట వేస్తుందని జిల్లా అదనపు కలెక్టర్ నగేష్ అన్నారు. శుక్రవారం కలెక్టరేట్ లోని మీటింగ్ హాల్లో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా జిల్లాస్థాయి మత్స్యకారులకు అవగాహన సదస్సు కార్యక్రమాన్ని నిర్వహించా రు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా జిల్లా అదనపు కలెక్టర్ నగేష్, జిల్లా మత్స్యశాఖ ఇన్చార్జి గడప దేవేందర్ లు పాల్గొన్నారు. ముందుగా జ్యోతి ప్రజ్వలన చేసి, రాష్ట్ర గీతం జయ జయహేతో.. కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ నగేష్ మాట్లాడుతూ.. మత్స్య సంపదను పరిరక్షించడం ద్వారా మత్స్యకారుల ఆర్థిక స్థితి మరింత బలోపేతం అవుతుందని పేర్కొన్నారు. ప్రభుత్వం మత్స్య కార్మికుల సంక్షేమానికి అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తోందని, వాటిని ప్రతి మత్స్యకారుడు సద్వినియోగం చేసుకోవా లని సూచించారు. ప్రస్తుతం మార్కెట్‌లో చేపలకు మంచి డిమాండ్ ఉందని తెలిపారు. మత్స్య సహకార సంఘం పర్సన్ ఇంచార్జి గడప దేవేందర్ మాట్లాడుతూ.. ప్రతి మత్స్యకారుడు ప్రకృతి సంపదను కాపాడే బాధ్యతతో పనిచేయాలని పిలుపునిచ్చారు. సరైన పద్ధతుల్లో చేపల పెంపకం చేపడితే మత్స్యకారులకు అధిక ఆదాయం లభిస్తుందని తెలిపారు. జిల్లాలో200మత్స్యసొసైటీలో15,888మత్స్యకార్మికసభ్యులు ఉన్నారని,అందులో 25 మంది మహిళా మత్స్య కార్మికులు ఉన్నారన్నారు. ఉమ్మడి మెదక్ జిల్లా మత్స్య శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ మల్లేశం మాట్లాడుతూ.. ప్రభుత్వం అందిస్తున్న సబ్సిడీలు, రుణ సౌకర్యాలు, బీమా పథకాలు, మత్స్యకార భరోసా పథకాల గురించి వివరించి ప్రతి లబ్ధిదారుడు నమోదు చేసుకోవాలని కోరారు. మత్స్యకారులకు చేపల పెంపకంలో పాటించాల్సిన శాస్త్రీయ పద్ధతులు, చెరువుల నిర్వహణ, చేపల విత్తనాల ఎంపిక, ఆహార నిర్వహణ, నీటి నాణ్యత పరిరక్షణ, వ్యాధుల నివారణ వంటి అంశాలపై సమగ్రంగా అవగాహన కల్పించారు. అలాగే ఆధునిక సాంకేతికతను వినియోగించి చేపల ఉత్పత్తిని పెంచుకోవచ్చని వివరించారు. మత్స్యకారులు భద్రతా చర్యలను తప్పనిస రిగా పాటించాలని, వర్షాకాలం , తుఫాను సమయాల్లో జాగ్రత్తగా ఉండాలని సూచించారు. చేపల వేటకు వెళ్లే ముందు వాతావరణ సమాచారం తెలుసుకోవడం, లైఫ్ జాకెట్లు ధరించడం, పడవల భద్రతా ప్రమాణాలను పాటించడం అత్యంత అవసరమని తెలిపారు. అలాగే చెరువుల్లో అక్రమ వేట, విషపదార్థాల వినియోగం, పేలుడు పదార్థాలతో చేపల వేట వంటి చర్యలు మత్స్య సంపదకు తీవ్ర నష్టం కలిగిస్తాయని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో అధికారులు, మత్స్యకారులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## పోలీసులపై శ్రీధర్ రెడ్డి చేసిన వ్యాఖ్యలు పూర్తిగా అవాస్తవం

**– ఆరోపణలు కాదు ఆధారాలతో నిరూపించాలి- సంగారెడ్డి డి.ఎస్.పి సత్తయ్య గౌడ్**



**కొండాపూర్ ప్రజా జ్యోతిః** మండల కేంద్రంలో గల పోలీస్ స్టేషన్లో శుక్రవారం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో సంగారెడ్డి డి.ఎస్.పి సత్తయ్య మాట్లాడుతూ తోగర్ పల్లి గ్రామానికి చెందిన శ్రీధర్ రెడ్డి పోలీసులపై చేసిన వ్యాఖ్యలు అవాస్తవమని సంగారెడ్డి డీఎస్పీ సత్తయ్య గౌడ్ అన్నారు. శుక్రవారం ఆయన మాటలు ఖండిస్తూ పోలీస్ స్టేషన్ లో మీడియా సమావేశం నిర్వహించారు. అలియాబాద్ శివారులో ఏర్పాటు చేస్తున్న పరిశ్రమ వారిని శ్రీదర్ రెడ్డి బెదిరింపులకు గురి చేస్తున్నాడని ఆరోపణ రావడంతో స్టేషన్కు పిలిపించమన్నారు. ముందు కూర్చోబెట్టి మాట్లాడినా మహిళా పోలీసు అధికారిణిపై మాటలు అనడంతో ఎస్సై కింద కూర్చోబెట్టారన్నారు. ఆ మర్యాద తామే పొడగొట్టుకోవడం వల్ల ఘటన జరిగిందని అన్నారు. సమస్య ఉంటే సంబంధిత పై అధికారులకు పిర్యాదు చేస్తే , గ్రామ సభ్యులతో చర్చిస్తే సమస్య పరిష్కారం అయ్యేదని అన్నారు. శ్రీధర్ రెడ్డిపై గతంలో ఐదు కేసులు ఉన్నాయని, తాము కేసు అవుతుందని ముందే తెలిసి అలా చేసినట్లు వీడియోల్లో చెప్పడం గమనించాలని అన్నారు. చట్ట వ్యతిరేక కార్యక్రమాలకు పాల్పడితే చర్యలు తప్పవని హెచ్చరించారు. రాజకీయ నాయకులకు పోలీసులకు ఎలాంటి సంబంధం ఉండదని పోలీసులు చట్టపరమైన చర్యలు తీసుకుంటారు కానీ ఏ రాజకీయ నాయకునికి లోబడి ఎవర్ని ఇబ్బంది పెట్టరని అన్నారు. మహిళా ఎస్సై పై అసభ్య పదజాలంతో మాట్లాడడం వల్ల అతనిని పోలీస్ స్టేషన్లో కింద కూర్చున్న పెట్టడం జరిగిందని అన్నారు. కార్యక్రమంలో సీఐ సుమన్, ఎస్సై సోమేశ్వరి,పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



## గ్రామస్తుల కష్టసుఖాల్లో తోడుగా సర్పంచ్ సునితా మహిపాల్

**- అడివయ్య, కిష్టమ్మ ల అంత్యక్రియలకు ఆర్థిక సాయం**

**- ఇరు కుటుంబాలకు 6వేల చొప్పున అందజేసిన సర్పంచ్**



**అందోలు, మే08, (ప్రజాజ్యోతి):** గ్రామస్తుల కష్టసుఖాల్లో సర్పంచ్ సునీత మహిపాల్ తోడుగా నిలుస్తూ చేదోడువాదోడుగా నిలుస్తున్నారు. గ్రామ ప్రజల కష్టసుఖాల్లో తోడుగా ఉంటానని సర్పంచ్ ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీని తూచా తప్పకుండా పాటిస్తున్నారు. ప్రజల మంచి చెడులో తోడుగా ఉంటూ ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీలు నెరవేరుస్తున్నారు. అందోలు మండలం కన్సాన్ పల్లి గ్రామంలో బేగరి కిష్టమ్మ, రామన్న గారి అడివయ్య లు అనారోగ్యం కారణంగా శు క్రవారం అకాల మరణం చెందారు. విషయం తెలుసుకున్న సర్పంచ్ సునీత మహిపాల్ తన అనుచరులతో కలిసి బేకరి కిష్టమ్మ, రామన్న గారి అడివయ్య ల కుటుంబీకులను కలిసి తమ ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా కిష్టమ్మ, అడివయ్య ల అంత్యయక్రియల కోసం వారి కుటుంబీకులకు 6వేల చొప్పున ఆర్థిక సాయం అందజేసారు. అడివయ్య, కిష్టమ్మ ల పార్థీవ దేహాల వద్ద నివాళులు అర్పించిన సందర్భంగా సర్పంచ్ సునీత మహిపాల్ వెంట శేరి వెంకటరెడ్డి, బేగరి జాను, వెంకయ్య, మోహన్, శంకర్, దుర్గయ్య, సత్తయ్య, నర్సింలు, కిష్టయ్య తదితరులు ఉన్నారు.

## అమ్మవారి కృపతో ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలి

**-కొర్లకుంట చిత్తారమ్మ విగ్రహ ప్రతిష్టాపనలో పాల్గొన్న ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి**



**జిన్నారం/ప్రజాజ్యోతి :** అమ్మవారి కృపతో ప్రజలందరూ సుఖసంతోషాలతో ఆయురారోగ్యాలతో ఉండాలని కోరుకున్నట్లు పటాన్ చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు. జిన్నారం మున్సిపల్ పరిధిలోని కొర్లకుంట గ్రామంలో నూతనంగా నిర్మించిన చిత్తారమ్మ దేవాలయంలో శుక్రవారం నిర్వహించిన అమ్మవారి విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమంలో ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. గ్రామీణ ప్రాంతాల్లో నిర్మించి నూతన దేవాలయాలకు సంపూర్ణ సహకారం అందిస్తున్నట్లు తెలిపారు. ప్రతి ఒక్కరూ దైవభక్తిని పెంపొందించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ మాజీ వైస్ చైర్మన్ ప్రభాకర్, జిన్నారం మున్సిపల్ చైర్మన్ జనార్ధన్, మాజీ జెడ్పిటిసి బాల్ రెడ్డి, మాజీ ఎంపీపీ దేవానందం, కౌన్సిలర్ లు కోఆప్షన్ సభ్యులు , సీనియర్ నాయకులు వెంకటేష్ గౌడ్, ప్రకాశ్ చారి, నరసింహ, బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు, గ్రామస్తులు, ఆలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# కొనుగోలు కేంద్రాల్లో రైతులకు పూర్తి సౌకర్యాలు కల్పించాలి

**-రైతులు తేమ లేకుండా ధాన్యాన్ని ఆరబెట్టి కొనుగోలు కేంద్రాలకు తీసుకురావాలి-తహసిల్దార్ అశోక్**

**కొండాపూర్ ప్రజా జ్యోతి :**

మండలంలోని వడ్ల కొనుగోలు కేంద్రం కొండాపూర్ ను తహసిల్దార్ అశోక్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా కొనుగోలు కేంద్రాల వద్ద అవసరమైన అన్ని సౌకర్యాలు కల్పించాలని అధికారులకు సూచించారు. తహసిల్దార్ కార్యాలయంలో సహకార సంఘాల సీఈఓలతో సమావేశం నిర్వహించి, రైతులకు గోనె సంచులు, వడ్లు ఆరబెట్టేందుకు తాడిపత్రి, త్రాగునీరు, రవాణా సౌకర్యం అందుబాటులో ఉంచాలని ఆదేశించారు. రైతులు తీసుకువచ్చే ధాన్యాన్ని స్వీకరించి, ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ అధికారి




గణేష్, కొండాపూర్ సీఈఓ సిరాజ్, మల్కాపూర్ సీఈఓ మధుసూదన్ రెడ్డి, గొల్లపల్లి సీఈఓ రాజశేఖర్, తెర్పోల్ మురళి, మారేపల్లి సంగమేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

# పత్తి పంటలో కందిని అంతర పంటగా సాగు చేయాలి

**-రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు కార్యక్రమంలో డా. శేఖర్**

**అందోలు, మే08, (ప్రజాజ్యోతి):**

రైతులు పత్తి పంటలో కందిని అంతర పంటగా సాగు చేయాలని 'రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు' కార్యక్రమంలో ప్రొఫెసర్ జయశంకర్ విశ్వవిద్యాలయం శాస్త్రవేత్త డాక్టర్ శేఖర్ సూచించారు. వట్టిపల్లి మండలం నాగులపల్లి లో నిర్వహించిన రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు కార్యక్రమంలో ప్రొఫెసర్ జయశంకర్ విశ్వవిద్యాలయం సహాయ ఆచార్యులు డాక్టర్ శేఖర్ వానాకాలం వేసే పత్తి పంటలో అంతర పంటగా కంది పంటను వేయాలని సూచించారు. ప్రతి 6 సాళ్ళకు ఒక సాలు కంది ని వేయాలని తెలిపారు. పత్తిలో అంతర పంటగా కందిని వేయడం వల్ల చీడపీడల బెడద తగ్గుతుందని అతివృష్టి, అనావృష్టి సందర్భంగా పంటలో వచ్చే నష్టాలు తీవ్రత తక్కువగా ఉంటుందని అన్నారు. అంతర పంటలు వేయడంతో పాటు రైతులు మోతాదుకు మించి ఎరువులు వేయొద్దని చీడ పీడల



నివారణకు మొదట దశలో వేప నూనె వాడాలని తెలిపారు. కార్యక్రమం ఉద్దేశాలు విస్తరణ విధానాలను డా. ఉత్తేజ్, విస్తరణ విభాగం వివరించారు. ఈ కార్యక్రమం లో గ్రామ రైతులు విస్తరణ అధికారి ప్రవీణ్ లు పాల్గొన్నారు.

# గంగ కత్వ కాలువ ఆధునీకరణకు ప్రభుత్వం సమ్మతి

- **జగ్గారెడ్డి కోరిక మేరకు రూ.42 కోట్ల విడుదలకు ప్రభుత్వం అంగీకారం - 3000 ఎకరాలకు గంగ కత్వ ద్వారా సాగునీరు**
- **దశాబ్దాలుగా ఆధునీకరణ కు నోచుకోని నిజాం కాలం నాటి గంగ కత్వ కాలువ**
- **నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, ఆ శాఖ ఉన్నతాధికారుల తో సెక్రటేరియట్ లో సమావేశమైన జగ్గారెడ్డి**
- **గంగ కత్వ ఆధునీకరణ పనులకు త్వరలో సీఎం రేవంత్ రెడ్డి తో శంఖుస్థాపన**

**ప్రజా జ్యోతి సంగారెడ్డి స్టాఫ్ రిపోర్టర్:**

సదాశివపేట మండలం సూరారం గ్రామం నుండి మొదలయ్యే నిజాం కాలం నాటి గంగ కత్వ కాలువ ఆధునీకరణ కు జగ్గారెడ్డి చొరవతో ఎట్టకేలకు మోక్షం లభించింది. నిజాం కాలం లో నిర్మించిన ఈ కాలువ ఇప్పటివరకు మరమ్మత్తు కు నోచుకోలేదు. దశాబ్దాల పాటు మరమ్మత్తుల కోసం అధికారులు ప్రతిపాదనలు పంపుతున్న పనులకు మోక్షం కలుగలేదు. గంగ కత్వ ఆయకట్టు రైతులు , స్థానిక నేతల కోరిక మేరకు జగ్గారెడ్డి రెండు నెలల క్రితం నీటి పారుదల శాఖ అధికారుల తో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఆధునీకరణ పనుల కోసం వెంటనే కొత్త ప్రతిపాదనలు రూపొందించాలని అధికారులకు సూచించారు. కాలువ ఆధునీకరణ పనులకోసం నీటి పారుదల శాఖ అధికారులు రూ.42 కోట్లతో ప్రతిపాదనలు తయారు చేసి ప్రభుత్వానికి పంపారు. ఆ ప్రతిపాదనలకు ప్రభుత్వం తాజాగా ఆమోదం తెలిపింది. నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, ఉన్నతాధికారులతో సెక్రటేరియట్ లో జగ్గారెడ్డి సమావేశం అయ్యారు. గంగకత్వ కాలువకు చేపట్టబోయే ఆధునీకరణ పనులపై ఈ సమావేశం లో చర్చించారు. **ఆధునీకరణ పనులు ఇలా...**గంగ కత్వ కాలువ సదాశివపేట మండలం సూరారం గ్రామం లో ప్రారంభం అయ్యి 11 గ్రామాలను కలుపుతూ సదాశివపేట మండలం లోని మాచిరెడ్డి పల్లి గ్రామం వరకు సుమారు 15 కిలో మీటర్ల పొడవునా విస్తరించి ఉంది. గంగకత్వ కాలువ కు 33 చెరువుల నుండి ఫీడర్ చానల్స్ ఉన్నాయి. ఆధునీకరణ పనుల్లో భాగంగా కాలువకు లైనింగ్ పనులు




చేపడతారు. కాలువ పైన అవసరం ఉన్న చోట కొత్త బ్రిడ్జి ల నిర్మాణం, పాత వాటికి మరమ్మత్తు పనులు చేస్తారు. దీనితో పాటు కాలువ పొడవునా తుములకు రిపేర్లు చేస్తారు. ఈ కాలువ పనులు పూర్తయితే 3000 ఎకరాల ఆయకట్టుకు సాగునీరు అందించవచ్చు.**సీఎం రేవంత్ రెడ్డి తో శంకుస్థాపనః...** సీఎం రేవంత్ రెడ్డి త్వరలో సంగారెడ్డి కి రానున్న నేపథ్యం లో గంగకత్వ పనులకు సైతం సీఎం తో శంకుస్థాపన చేయించేందుకు జగ్గారెడ్డి ఏర్పాట్లు చేస్తున్నారు. ఈ మేరకు త్వరత గతిన ఏర్పాట్లు చేసుకోవాలని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి సమక్షంలో జరిగిన సమావేశం లో అధికారులకు జగ్గారెడ్డి సూచించారు. సీఎం రేవంత్ రెడ్డి, నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, జిల్లా మంత్రి దామోదర్ రాజనర్సింహ, ఇంచార్జ్ మంత్రి వివేక్ వెంకట స్వామి చేతుల మీదుగా గంగ కత్వ పనులకు శంకుస్థాపన జరుగుతుందని జగ్గారెడ్డి అధికారులకు వివరించారు.

# వేసవిలో పశువుల జాగ్రత్తే ముఖ్యం

**- పశువైద్యాధికారిణి డాక్టర్ ఫర్హీన్ ఫాతిమా**



**కౌడిపల్లి ప్రజా జ్యోతి మే 08:** ఎండల తీవ్రత పెరుగుతున్న నేపథ్యంలో పాడి పశువుల సంరక్షణపై రైతులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని మండల పశువైద్యాధికారిణి డాక్టర్ ఫర్హీన్ ఫాతిమా, ఉప సర్పంచ్ శ్వేతా మల్లికార్జున గౌడ్ సూచించారు. 99 రోజుల 'ప్రజా పాలన – ప్రగతి నివేదిక'లో భాగంగా శుక్రవారం మండల కేంద్రంలో ఉచిత పశువైద్య, గర్భకోశ వ్యాధుల నివారణ శిబిరాన్ని నిర్వహించారు. గ్రామ ఉప సర్పంచ్ శ్వేతా మల్లికార్జున గౌడ్ ప్రారంభించి ఈ శిబిరంలో పశువులకు గర్భకోశ పరీక్షలు, ఎద నిర్ధారణ, లేగ దూడలకు నట్టల నివారణ మందులు వేశారు. వేసవిలో పశువుల యాజమాన్య పద్ధతులపై రైతులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో వార్డు సభ్యులు దేవేందర్ లక్ష్మి శరత్ , సిబ్బంది కిషన్ బాబు, వేణు, రామకృష్ణ, వీరారెడ్డి, గోపాలమిత్రలు కవిత, విట్టల్ తదితరులు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోళ్లు చేపట్టాలని రోడ్డెక్కిన రైతులు

**చొప్పదండి, మే 8**

ధాన్యం కొనుగోళ్లను చేపట్టాలని కొనుగోలు చేసిన ధాన్యాన్ని తరలించాలని కోరుతూ మండలంలోని ఆర్నకొండలో రైతులు రాస్తారోకో చేశారు. గత వారం రోజులుగా ధాన్యం కొనుగోళ్లు నత్తనడకన సాగుతున్నాయని కాంటాలు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రంలోనే ఉన్నాయని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. మిల్లర్లు ధాన్యాన్ని దింపుకోవడం లేదని లారీలు రావడం లేదని కొనుగోళ్లు నిలిచిపోగా పట్టించుకు నేవారు కరువయ్యారని రైతులు ఆగ్రహం వ్యక్తం చేశారు. గురువారం రాత్రి అకస్మాత్తుగా గాలి దుమారం రావడంతో పాలితిన్ కవర్లు లేక నానా అగచాట్లు పడ్డామని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. కాగా సంఘటన స్థలానికి సీఐ ప్రదీప్ కుమార్ వచ్చి రైతులతో మాట్లాడగా శాంతించి రాస్తారోకోను విరమించారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలపై ఎమ్మెల్యే నిర్లక్ష్యం వహిస్తున్నారని మాజీ ఎమ్మెల్యే సుంకె రవిశంకర్, కిసాన్ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు సింగిరెడ్డి కృష్ణారెడ్డి అన్నారు. రైతులతో కలిసి రాస్తారోకోలో పాల్గొన్న అనంతరం మాట్లాడుతూ కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం పేరుకుపోయి ఉన్నా యంత్రాంగం పట్టించుకోవడం లేదని, ఇప్పటికీ 90 శాతం ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో ఉండడం ప్రభుత్వ నిర్లక్ష్యానికి నిదర్శనమని అన్నారు. తక్షణమే కొనుగోలు కేంద్రాల్లో ఉన్న ధాన్యాన్ని పూర్తిగా కొనుగోలు చేసి తరలించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షులు మొగిలి మహేష్, నాయకులు గుంట రవి, గొల్ల గట్టయ్య, కొమ్ము రమేష్, విలాసాగరం అంజయ్య, రాపెల్లి శ్రీనివాస్, కాయిత సాయి, గుండె వెంకటేష్, రైతులు పాల్గొన్నారు.

# జనాభా గణన అవగాహన ర్యాలీ

**కరీంనగర్ టౌన్, మే 8**

దేశ ప్రగతికి పునాది జనగణనపై ప్రజల్లో అవగాహన కల్పించేందుకు నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో శుక్రవారం నగరంలో భారీ అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ ఆకర్యక్రమానికి ముఖ్యఅతిథులుగా మేయర్ కొలగాని శ్రీనివాస్, సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్‌రెడ్డి, మున్సిపల్ కమిషనర్ ప్రఫుల్‌దేశాయ్, ఆర్డీవో మహేశ్వర్ హాజరై కళాభారతి వద్ద జెండా ఊపి ర్యాలీ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఉద్యోగులు, సిబ్బంది, వాకర్లు, క్రీడాకారులు, విద్యార్థులతో కలిసి అంబేద్కర్ స్టేడియం వరకు అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ జనాభా లెక్కింపు దేశ భవిష్యత్‌ను, అభివృద్ధి ప్రణాళి కలను నిర్ణయించే ఒక అత్యంత కీలకమైన ప్రక్రియ అని అన్నారు. ప్రజల ప్రస్తుత అవసరాలను గుర్తించి, దానికి అనుగుణంగా విద్య, ఉపాధి, మౌళిక వసతుల కల్పనకు ప్రణాళికలు రూపొందించడానికి జనాభా గణన అవసరమని అన్నారు. ప్రతి పౌరుడు తమ వివరాలను నమోదు చేయించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు కార్పొరేటర్లు, అధికారులు, ఉద్యోగులు, క్రీడాకారులు, వాకర్లు పాల్గొన్నారు.

# ప్రపంచ రెడ్ క్రాస్ సంస్థ 8.మే. దినోత్సవాన్ని ప్రపంచవ్యాప్తంగా మానవతా సేవలకు ప్రసిద్ధి చెందింది

## -ఇది ప్రకృతి విపత్తులు, యుద్ధాలు, సమయంలో అత్యవసర సహాయం అందిస్తుంది









**కల్వ్ ర్. 8.మే. ప్రజా జ్యోతి :**
(మే 8, 2026) ప్రపంచ రెడ్ క్రాస్ దినోత్సవం ఈ యొక్క ప్రత్యేకత విశిష్ట సేవలపై ప్రత్యేక కథనం ప్రతి సంవత్సరం మే 8న రెడ్ క్రాస్ సంస్థ సేవలను గుర్తించేందుకు ఈ రోజును జరుపుకుంటారు.చరిత్రరెడ్ క్రాస్ సంస్థను హెన్రీ డ్యూనాంట్ 1863లో స్థాపించారు, వారి జన్మదినమైన మే 8నే ఈ దినోత్సవం జరుగుతుంది.ప్రపంచవ్యాప్తంగా విపత్తులు, యుద్ధాల్లో ప్రజలకు సహాయం అందించడమే లక్ష్యం.ప్రాముఖ్యతవైద్య సేవలు, రక్తదాన శిబిరాలు, విపత్తు సహాయం వంటి కార్యక్రమాలు ఈ రోజు నిర్వహిస్తారు.భారతదేశంలో కూడా ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ఈ సందర్భంగా కార్యక్రమాలు చేపడుతుంది.ప్రయోజనాలువిపత్తు రాహతి, అత్యవసర వైద్య సహాయం, రక్త దానం అవగాహన, ప్రాథమిక చికిత్స శిక్షణ వంటి సేవలు అందిస్తుంది.శరణార్థులకు, పేదలకు, వృద్ధులకు, పిల్లలకు ఆహారం,యం, ఆరోగ్య కార్యక్రమాలు నడుపుతుంది.

యుద్ధాల్లో గాయపడిన సైనికులకు, బాధితులకు మొదటి సహాయం చేసి మానవత్వాన్ని కాపాడుతుంది.

**నష్టాలు లేదా వివాదాలు :**
రెడ్ క్రాస్‌కు సాధారణంగా పెద్ద నష్టాలు లేవు, కానీ కొన్ని సందర్భాల్లో నిధుల వాడకంపై విమర్శలు వచ్చాయి. ఉదాహరణకు, కొన్ని దేశాల్లో ప్రభుత్వాలు లేదా ఇతర సంస్థలతో సంఘర్షణలు జరిగాయి, కానీ మొత్తంగా దీని సేవలు సానుకూలమైనవి.ఎవరికి సహాయం చేస్తుంది.ప్రతి ఒక్కరినీ సహాయం చేస్తుంది, ముఖ్యంగా విపత్తు బాధితులు, యుద్ధ గాయాలతో బాధపడుతున్నవారు, పేదలు, శరణార్థులు, తలసీమియా వంటి వ్యాధి బాధితులు.ఎలా సహాయం చేస్తుంది.అత్యవసరంగా అంబులెన్స్‌లు, వైద్య సామగ్రి, ఆహారం, నీరు అందిస్తుంది.రక్త బ్యాంకులు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, శిక్షణ కార్యక్రమాలు నడుపుతుంది.ప్రపంచవ్యాప్తంగా 192 దేశాల్లో శాఖలు ఉండి, జెనీవా సవాలు ఒప్పందం ప్రకారం పనిచేస్తుంది.

**రెడ్ క్రాస్ సొసైటీ అంతర్జాతీయంగా 1864లో:** స్విట్జర్లాండ్‌లోని జెనీవాలో స్థాపించబడింది.హెన్రీ డ్యూనాంట్ ప్రేరణతో 12 దేశాల ప్రతినిధులు మొదటి జెనీవా సమావేశంలో ఈ సంస్థను ఏర్పాటు చేశారు.స్థాపన వివరాలుయుద్ధాల్లో గాయపడిన సైనికులకు సహాయం అందించేందుకు 1864 ఆగస్టు 22న జెనీవా కన్వెన్షన్ ఒప్పందం ద్వారా ఇది అధికారికంగా ప్రారంభమైంది.భారతదేశంలో ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ 1920లో స్థాపించబడింది.ముఖ్య సమాచారంజెనీవా కమిటీ ఆఫ్ రెడ్ క్రాస్ (ఐసీర్క్ ) మొదటి సంస్థగా పనిచేస్తుంది.మానవతావాద సేవలకు మూడుసార్లు

**నోబెల్ శాంతి బహుమతిః** గెలిచింది.భారతదేశంలో ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ (ఇరక్స్ ) 1920లో స్థాపించబడింది, ఇది ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ చట్టం కింద ఏర్పడింది. ఇది భారత రాష్ట్రపతి అధ్యక్షతన నడుస్తుంది మరియు దేశవ్యాప్తంగా 36 రాష్ట్ర/కేంద్ర పాలిత ప్రాంతాలు, 700కి పైగా జిల్లా బ్రాంచ్‌లతో పనిచేస్తుంది.స్థాపన వివరాలుఇరక్స్ ని సర్ క్లాడ్ హిల్ ప్రారంభించారు,

**మొదటి చైర్మన్ సర్ విలియం మాల్కమ్ హైలీః** 1920 మార్చి 17న చట్టం పాసైంది మరియు జూన్ 7న మొదటి మేనేజింగ్ బాడీ ఏర్పడింది. ఇది అంతర్జాతీయ రెడ్ క్రాస్ మూవ్‌మెంట్ భాగం.అభివృద్ధి ఌ సేవా కార్యక్రమాలుఇరక్స్ విపత్తు ఉపశమనం, ఆరోగ్య సంరక్షణ, రక్త దానం, ఫస్ట్ ఎయిడ్ శిక్షణ, యూత్ ప్రోగ్రామ్‌లు, మాతృత్వ/బాలల సంక్షేమం, వొకేషనల్ ట్రైనింగ్, హేజ్.ఐ.వి. /ఎయిడ్స్ కార్యక్రమాలు, ఆసుపత్రి సేవలు నిర్వహిస్తుంది. ఇవి దేశవ్యాప్త బ్రాంచ్‌ల ద్వారా, ఉదా. తెలంగాణలో ఆరోగ్య విద్య, రక్త దానం, మానసిక వికలాంగుల ఆశ్రమాలు. ప్రతి రాష్ట్రంలో గవర్నర్ అధ్యక్షత, జిల్లా కలెక్టర్‌లు జిల్లా బ్రాంచ్‌లు నడుపుతారు.

**నిర్వహణ – నిర్వాహకులు :**
జాతీయ మేనేజింగ్ బాడీ (18 మంది): అధ్యక్ష – శ్రీమతి ద్రౌపది ముర్ము (భారత రాష్ట్రపతి), చైర్మన్ – జగత్ ప్రకాశ్ నడ్డా (ఆరోగ్య మంత్రి), వైస్ చైర్మన్ – డా. అనంత పంధరే. సెక్రటరీ జనరల్ (ఇన్‌చార్జ్) – శ్రీ విజయ్ నెహ్రా ఞూా, ఇతరులు: డా. వన్‌శ్రీ సింగ్ (జాయింట్ సెక్రటరీ), లలిత్ వధ్వా మొదలైనవారు. రాష్ట్ర బ్రాంచ్‌లలో స్థానిక నాయకులు నిర్వహిస్తారు, ఉదా. తెలంగాణ: డా. తమిళిసై సౌందరరాజన్ అధ్యక్ష.?ఇరక్స్ ప్రధాన సేవా కార్యక్రమాలు విపత్తు ప్రతిస్పందన, ఆరోగ్య సంరక్షణ, రక్త సేవలు, ఫస్ట్ ఎయిడ్ శిక్షణ, యూత్ ఎంగేజ్‌మెంట్, కమ్యూనిటీ అభివృద్ధిని కవర్ చేస్తాయి. ఇవి దేశవ్యాప్త 1200ం బ్రాంచ్‌ల ద్వారా నిర్వహించబడి, లక్షల మందికి సహాయం అందిస్తాయి.ప్రధాన కార్యక్రమాలువిపత్తు ప్రతిస్పందన ఌ ప్రిపేర్డ్‌నెస్: ప్రాకృతిక విపత్తుల్లో రిలీఫ్, రెస్క్యూ, రిహాబిలిటేషన్; సర్వీస్ వాలంటీర్లు (10,600ం మందీలో) ఎల్డర్లీ, పీడబ్ల్యూడీలకు సహాయం.ఆరోగ్య ఌ కేర్: హాస్పిటల్ సేవలు, మాతృత్వ/బాలల సంక్షేమం, హేజ్.ఐ.వి. /ఎయిడ్స్ , టీబీ ప్రివెన్షన్, యోగా/ఆయుష్ క్లినిక్స్, హోమ్ నర్సింగ్.

**రక్త సేవలు: 100ం బ్లడ్ బ్యాంకులు :** వాలంటరీ డొనేషన్ క్యాంపులు; 1962 నుంచి పయనీర్, థాలసీమియా రోగులకు ఫ్రీ బ్లడ్.శిక్షణ – యూత్: ఫస్ట్ ఎయిడ్, నర్సింగ్, వొకేషనల్ ట్రైనింగ్ సెంటర్లు, జూనియర్/యూత్ రెడ్ క్రాస్.ఇతరాలు: ట్రేసింగ్, ఫ్యామిలీ న్యూస్ సర్వీస్, సీనియర్ సిటిజన్ హోమ్స్, అనాథాశ్రమాలు.ప్రభావంఇరక్స్ కోవిడ్‌లో వల్నరబుల్ సెక్షన్లకు డోర్–టు–డోర్ సపోర్ట్, డిజాస్టర్ రెస్పాన్స్‌లో లక్షలాది మందిని సహాయం చేసింది. రక్త బ్యాంకులు దేశంలోనే అతిపెద్ద వాలంటరీ నెట్‌వర్క్, కమ్యూనిటీల్లో ఆరోగ్య అవగాహన పెంచి, విపత్తు రిస్క్ తగ్గించాయి.

**తెలంగాణ/ఏపీలో 33:** ం డిస్ట్రిక్ట్ బ్రాంచ్‌లు ఆరోగ్య విద్య, బ్లడ్ డొనేషన్‌ల ద్వారా స్థానిక ప్రభావం చూపాయి.?ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ (ఇరక్స్ ) భవిష్యత్ ప్రణాళికలు డిజిటల్ టెక్నాలజీ అడాప్షన్, యూత్ వాలంటీర్ల పెరుగుదల, సేవల విస్తరణపై దృష్టి సారిస్తాయి.ప్రధాన లక్ష్యాలుటెక్నాలజీ ఇంటిగ్రేషన్: డిజిటల్ ప్లాట్‌ఫారమ్‌ల ద్వారా విపత్తు ప్రతిస్పందన, రక్త దానం, ఆరోగ్య సేవలను విస్తరించడం;.యూత్ ఌ కమ్యూనిటీ ఎంగేజ్‌మెంట్: జూనియర్/యూత్ రెడ్ క్రాస్ యూనిట్లను బలోపేతం చేసి, యువతను ఎక్కువగా భాగస్వాములను చేయడం. సేవల విస్తరణ: గ్రామీణ/పట్టణ ప్రాంతాల్లో ఆరోగ్య కేర్, ఎమర్జెన్సీ సర్వీసెస్, బ్లడ్ డొనేషన్ క్యాంపులు పెంచడం; సీస్సార్ , ప్రభుత్వ ఫండ్స్ ద్వారా సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్స్.అంచనా ప్రభావంఇరక్స్ ఇటీవలి రిపోర్టుల ప్రకారం (2022–23), మెడికల్ సపోర్ట్, ట్రైనింగ్ ప్రోగ్రామ్‌ల ద్వారా వేలాది మందికి ప్రయోజనం చేకూర్చింది, ఇది భవిష్యత్‌లో స్కేలప్ అవుతుంది. రాష్ట్రాల్లో కొత్త బిల్డింగ్స్ (సెంటెనరీ భవనాలు) హబ్‌గా మారి, స్థానిక సంక్షేమ కార్యక్రమాలు పెరుగుతాయి.ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ (ఇరక్స్ )కు 2030 వరకు స్పష్టమైన ప్రజ్ఞాపరూప లక్ష్యాలు అధికారికంగా ప్రకటించబడలేదు, కానీ వారి విజన్ డాక్యుమెంట్ మరియు స్ట్రాటజిక్ ప్లాన్‌ల ప్రకారం కొన్ని ముఖ్య లక్ష్యాలు ఉన్నాయి.ప్రధాన 2030 లక్ష్యాలుసేవల విస్తరణ: భారతీయ జనాభాలో కనీసం 10% మంది (విపత్తు లేదా సామాజిక బలహీనతల సమయంలో) ఇరక్స్ సేవలను పొందాలి; లింగం, వయసు, అనారోగ్యం, కుల/జాతి ఆధారంగా పూర్తి చేరుకోలు.డిజిటల్ ఌ టెక్ ఫోకస్: టెక్నాలజీతో విపత్తు ప్రతిస్పందన, రక్త దానం, ఆరోగ్య సేవలను మెరుగుపరచడం; ఞా×, మొబైల్ యాప్‌ల ద్వారా ప్రభావం పెంచడం.యూత్ ఇంక్లూజన్: యూత్ రెడ్ క్రాస్ యూనిట్లను బలోపేతం చేసి, యువతను వాలంటీరింగ్‌లో ఎక్కువగా భాగస్వాములను చేయడం.అంచనా ప్రభావంఈ లక్ష్యాలు ఞాణ+లు (సుస్థిర అభివృద్ధి లక్ష్యాలు)తో సమన్వయంగా ఆరోగ్యం, విపత్తు ప్రతిరోధం, సమానత్వాన్ని పెంచుతాయి. ఇరక్స్ ఇప్పటికే 1200ం బ్రాంచ్‌లతో పనిచేస్తూ, 2030 నాటికి గ్రామీణ/పట్టణ ప్రాంతాల్లో సూపర్ స్పెషాలిటీ సేవలు, ఎమర్జెన్సీ రెస్పాన్స్‌ను స్కేలప్ చేయాలని భావిస్తోంది..





